## రవి పిల్లల ఆస్పత్రి

2వ పేజీ కొరవ

ఒక్కొక్కటి ఒక ఎత్తు. దీనికి ముద్దుగా - లిచ్ బనియు అన్ వీల్స్ - అనే పేరు పెట్టుకున్నారు డాక్టర్ రవికుమార్. అయితే దానిలోని వసతులు చూస్తే మాత్రం ఆంజనేయుడు తెచ్చిన సంజీవని పర్వతం అన్నా తప్పులేదనిపిస్తున్నది. వైద్యం కోసం అన్ని శాస్త్ర ప్రక్రియలు, పరికరాలు, కంప్యూటర్లు వున్నాయా అన్న ఆశ్చర్యం కల్గుతున్నది. ఇందులోని ఆక్సిజన్ కాన్‌సెన్‌ట్రేటర్ సిలిండర్ల అవసరం లేకుండా గాలిలోనుంచే ఆక్సిజన్ తీసుకుని, శుద్ధి చేసి, బిడ్డలకు అందిస్తుందట. వెంటిలేటర్లు, గుండె చలనాన్ని క్రమబద్ధీకరించే కార్డియాక్ మానిటర్, బీపి అనలైజర్, శ్వాసకు సహకరించే రెస్పిరేటరి మానిటర్, ట్రాన్స్‌పోర్ట్ ఇంక్యూబేటర్ వంటివన్నీ వుంటాయి ఇందులో. ఒక చిన్న పిల్లల వైద్యుడు, వైద్య సహాయకులు వుంటారు. ఏ మారుమూల ప్రాంతంలో ఏ పసికందుకు ప్రాణాపాయం అన్న ఫోన్ వచ్చినా క్షణంలో అక్కడకు వెళ్లి, ఆ క్షణం నుంచే వైద్యం ప్రారంభించి, ఆస్పత్రికి చేర్చడం ఈ యూనిట్ వుద్దేశ్యం. సాధారణ అంబులెన్సులు కేవలం వాహన సౌకర్యం కల్పిస్తాయి; ఈ యూనిట్ మాత్రం నడిచే ఇంటెన్సివ్ కేర్ యూనిట్ వలె పనిచేస్తుంది.

ఈ అత్యాధునిక సౌకర్యం కేవలం ధనవంతులకే పరిమితం కాదు. పేదవారు, ఫీజు చెల్లించడానికి స్థోమత లేని వారు కూడా ఈ సంజీవని పర్వతాన్ని కోరవచ్చు. అటువంటి వారి కోసం డాక్టర్ రవి సతీమణి నిర్వహించే వసంత లక్ష్మి ఛారిటీస్ వారు దానికయ్యే ఖర్చు భరించి, వుచిత సేవ అందిస్తారు.

ఈ పరికరాలన్నీ లక్షల ఖర్చుతో కూడుకున్నవి. వాటి నిర్వహణకు కూడా చాలా పెద్ద మొత్తంలో వ్యయమౌతుంది. నెల్లూరు వంటి చిన్న టౌన్లో ఇంత ఆధునిక సౌకర్యాలు, సేవలు భరించగల్గే స్థోమత వున్న వారి సంఖ్య చాలా తక్కువ. అందువల్లే వీటిపై పెట్టే పెట్టుబడిని రాబట్టుకోవడం సులభం కాదు. కేవలం జమ, ఖర్చు లెక్క వేసుకుని వ్యాపార దృక్పథమైతే వీటి జోలికి వెళ్లలేరు. కాని తన వైద్యశాల ఆధునిక ఆరోగ్య ప్రదాత కావాలనే తపన తప్ప, లాభ నష్టాల ఆలోచన చేయని వాడు కావడంతో డాక్టర్ రవికుమార్ నెల్లూరులో ఈ ఆస్పత్రిని నిర్వహించగల్గుతున్నారు.

పది హేనవ వార్షికోత్సవం జరుపుకున్న డాక్టర్ రవికుమార్ గారికి మా హృదయ పూర్వక అభినందనలు, శుభాకాంక్షలు. ఆధునికతపై ఆయనకున్న మమకారం, మోజు ఇదే రీతిలో కొనసాగాలని, నెల్లూరు ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సౌకర్యాలు సమకూర్చిన విశిష్ట వ్యక్తిగా చరిత్రలో నిల్చిపోవాలని అభిలషిస్తున్నాము.

## వెయ్యేనుగుల బలం

మొదటి పేజీ కొరవ

జన్మభూమి, ప్రపంచ బ్యాంక్ అప్పులు వంటి విధానపర అంశాలపై చర్చ జరిగింది. అందువల్ల ఈ గెలుపు ద్వారా చంద్రబాబు విధానాలకు ప్రజలు మరొకసారి తమ ఆమోదం తెలిపినట్లే లెక్క. ఇంతకంటే సంతోషం ఏమి వుంటుంది ముఖ్యమంత్రికి. ఈ దెబ్బతో అసమ్మతి, గిసమ్మతి తెరమరుగై పోతాయి. ఇక ఇప్పట్లో ఏ తెలుగునేత కూడా ముఖ్యమంత్రిని ప్రశ్నించే సాహసం చేయడు కాక చేయడు.

కాంగ్రెస్‌కు మాత్రం ఇది కోలుకోలేని పరాజయం. ఖచ్చితంగా గెల్చి తీరవల్సిన తిరుపతి, రాజమండ్రిలలో ఓటమి కేవలం ఆ పార్టీ స్వయంకృతాపరాధమే. ఈ రెండు చోట్ల స్థానిక కాంగ్రెస్ నేతలే తమ అభ్యర్థుల ఓటమికి శక్తివంచన లేకుండా ప్రయత్నించారు. అభ్యర్థుల నిర్ణయంలో ఏర్పడిన అలుకలు తొలగించడానికి పిసిసి కాని సిఎల్పీ కాని ఎంత మాత్రం శ్రద్ధ తీసుకోక పోవడం వల్ల స్థానికంగా ఎవరికి వారు తమ వ్యక్తిగత కక్షలకు పార్టీని బలి చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలలో ఈ పరిణామం నిస్పృహను కల్గిస్తుంది. నేతలలో కూడా నీరసమే. ప్రభుత్వంపై పోరాటానికి నైతికంగా పెద్ద దెబ్బ ఇది.

**జమీన్‌రైతు చందా**
సంవత్సరానికి రూ.150

## సణుగుడు

2వ పేజీ కొరవ

చేయగలరా? చేస్తే దొంగలను, రౌడీలను అదుపు చేయగలరా? పోనీ ఏ మునిసిపల్ కమీషనరో, రెవిన్యూ అధికారో స్టేషన్‌కు వచ్చి పోలీసు చట్టం అమలుకు నిర్ణయం తీసుకుంటే ఎస్పీ గారు సహించగలరా?

రాత్రి 9 గంటల తర్వాత జనాన్ని రోడ్లలో తిరగనివ్వకుండా చేయడం నిరంకుశత్వం అవుతుంది; మనది ప్రజాస్వామ్య దేశం; రాజ్యాంగం ప్రజలకు కొన్ని రకాల స్వేచ్ఛ ఇచ్చింది; గాంధీ మహాత్ముడు అర్ధరాత్రి కూడా ఆడపిల్లలు స్వేచ్ఛగా రోడ్లలో తిరిగే రోజులు రావాలని కలలు కన్నాడు; కాని మన ఎస్పీ గారు మాత్రం మనిషన్న వాడు రోడ్లలో తిరగడానికి లేదని హుకుం చేస్తున్నారు. రాత్రి పూట జనం వునికి తగ్గితే దొంగ తనాలు తగ్గుతాయన్నది భ్రమ. పైపెచ్చు దొంగ తనాల నివారణ పోలీసు విధి; దొంగతనాలు ఎట్లా నివారించాలో నిర్ణయించుకోవల్సింది పోలీసులే; తమ బాధ్యత నెరవేర్చడానికి ప్రజలపై ఆంక్షలు విధించడం అన్యాయం. దీనికంటే మొత్తం జనాన్ని చీకటి పడినప్పటి నుంచి వెల్తురు వచ్చే దాకా జైలులో పెట్టేయండి - అసలు ఏ గొడవా వుండదు.

ఎస్పీ గారూ - ప్రజలలో మీకు మంచి పేరు వుంది; నీతి, నిజాయితీలతో, నిబద్ధతతో విధి నిర్వహణ చేసే వారుగా గుర్తింపు వుంది; ఇటువంటి నిరంకుశ పోకడలకు పూనుకుని అదే ప్రజల ద్వేషం కొని తెచ్చుకోకండి. మీరు వేసిన ఉత్తర్వు వల్ల మీ క్రింది స్థాయి సిబ్బంది ఎంతగా రెచ్చి పోతారో, అమాయక ప్రజలను ఎంతగా హింసిస్తారో, మామూళ్ల దండకం, పోలీసు దౌర్జన్యం ఎంతగా పెరిగిపోతుందో వూహించలేక పోవడం దురదృష్టకరం. ఈ నిర్ణయం వల్ల చిన్న చిన్న కాఫీ అంగళ్లు, బీడి బంకులు, నెట్టుడు బండ్లు పెట్టుకుని బ్రతికే వారి పొట్టకొట్టిన వారౌతున్నారు; మరొక ప్రక్క స్టార్ హోటళ్లు, బ్రాంది షాపులు మాత్రం స్వేచ్ఛగా అర్ధరాత్రి వరకు వ్యాపారం చేసుకుంటున్నాయి; వాటిని నివారించే అధికారం మీకు లేదన్న నిజం తెల్సినప్పుడు, సామాన్య జనాన్ని హింసించే అధికారం కూడా వుండదన్న నిజం తెలుసుకోవడం అవసరం. ఈ నియంతృత్వ ఆలోచనలు మానండి; మీ ఉత్తర్వులు తక్షణం ఉపసంహరించుకోండి.



Registered : RN 1156 / 57 No. Pig. / RNP / 52 / 8 / 2000


## జిల్లావార్తలు

5వ పేజీ తరువాయి

రోగుల సౌకర్యార్థంఎయిర్ కూలర్ అందుబాటులో పెట్టించాను. ఎక్స్‌రే ప్లాంటు ఏర్పాటు చేయించాను. అన్నీ వున్నా మీరు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో లేకుంటే ఎలా అని ప్రశ్నించారు. డ్యూటీలో వుండే డాక్టర్ రోగుల పట్ల దయ చూపాలని, మందులు నిత్యం స్టాకులో వుంచుకొని అవసరమైన వారికి వుపయోగించాలన్నారు. సిబ్బంది పని తీరు మార్చుకోకుంటే ఇబ్బంది పడతారని ఎమ్మెల్యే హెచ్చరించారు. జడ్పీటిసి సభ్యుడు పట్టాభిరామిరెడ్డి, బోర్‌వెల్ శ్రీనివాసులు నాయుడు ఎమ్మెల్యే వెంట పర్యటనలో పాల్గొన్నారు.

### దుస్థితిలో ఆత్మకూరు పంచాయతీ

అంగట్లో అన్నీ వున్నా అల్లుడు నోట్లో శని అన్నట్లు ఆత్మకూరు పంచాయతీ అభివృద్ధికి అన్నీ వనరులున్నా పాలకవర్గం శ్రద్ధ తీసుకోకపోవడం గ్రామంలో పరిస్థితులు అధ్వాన్నంగా తయారయ్యాయి. 25వేల మంది జనాభా వున్న ఈ పంచాయతీ సంవత్సరాదాయం 25లక్షలు. వీటిలో 21లక్షల రూపాయలు పంచాయతీ సిబ్బంది జీతాలకే సరిపోతాయి. ఆదాయం పెంచుకొనే మార్గాలున్నా దీనికి అనువైన పథక రచన పాలకులు చేయలేకున్నారు. పంచాయతీకి వివిధ సెంటర్లలో విలువైన రోడ్డు మార్జిన్ స్థలాలున్నాయి. వీటికి కూటి నీళ్లకు బాడుగకు ఇచ్చివున్నారు. సౌకర్యాలు మెరుగు పర్చక పోవడం వల్ల పన్ను వసూళ్లు చేయను వెళ్లిన సిబ్బందిని ప్రజలు నిలదీస్తున్నాయి. సర్పంచ్ అల్లారెడ్డి అనసూయమ్మ అయినా అధికారాలన్నీ ఆమె భర్త అల్లారెడ్డి కృష్ణారెడ్డే చలాయిస్తారు. పంచాయతీకి కావల్సిన సామాన్లు ముందే కొనుగోలు చేసి వాటిలో కమీషన్లు పొంది, ఆ తర్వాత ఆమోదానికి అజెండాలో పెడతారు. పారిశుద్ధ్య సిబ్బంది సరిగ్గా జీతాలు అవ్వక పోవడంతో వారు విధులకు హాజరు కావడం లేదు. దీనివల్ల పట్టణమంతా చెత్తాచెదారం పేరుకపోయి వుంది. ఇటీవల పంచాయతీలో తీర్మానంపెట్టకుండానే దోమల నిర్మూలన యంత్రాన్ని కృష్ణారెడ్డి కొనుగోలు చేశారు. పంచాయతీ ప్రస్తుత మున్న ఆర్థిక పరిస్థితులు దీన్నికొనుగోలు చేయాల్సిన అవసరం ఏమిటనేది ప్రతిపక్షాల ప్రశ్న. దోమల నిర్మూలన యంత్రం అప్పుడే సరిగ్గా పనిచేయడం లేదు. సక్రమంగా నీటి సరఫరా, వీధిలైట్లు వెలిగేలా చేయడంతోపాటు రోడ్లు నిర్మించి, పారిశుద్ధ్యం మెరుగుపర్చి ప్రజలను సంతృప్తి పరిస్తే, పన్నుల వసూళ్లకు ఎటువంటి సమస్యలు రావు. పంచాయతీ ఆదాయం పెరుగుతుంది. దీని ద్వారా మరిన్ని అభివృద్ధి పనులు జరుగుతాయి. కాని పాలకులకు ఈ ఆలోచనలే లేవు.


నెల్లూరు వేణుగోపాలస్వామి దేవస్థానంలో ధార్మికోపన్యాసం చేస్తున్న కంచి కామకోటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి. ప్రక్కన నిలబడి వున్నది ఎమ్మెల్యే వివేకానందరెడ్డి

### రీకో అభివృద్ధికి కృషి

ఆత్మకూరు గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (రీకో) అభివృద్ధికి కాయశక్తులా కృషి చేస్తానని సంస్థ కొత్త మేనేజింగ్ డైరక్టర్ కె.రమణయ్య చెప్పారు. బుధవారం జమీన్‌రైతు విలేఖరితో మాట్లాడుతూ తాను బాధ్యతలు స్వీకరించాక రీకో పరిధిలో విద్యుత్ చౌర్యం చేస్తున్న 105 మందిపై పోలీసులు కేసుపెట్టి పెనాల్టీ రూపంలో మూడు లక్షల 10వేల రూపాయలు వసూలు చేశానన్నారు. గతంలో నెలవారి విద్యుత్ బిల్లులు 20లక్షలు వసూలయ్యేవని, ప్రస్తుతం ఆ మొత్తం 35లక్షల నుండి 40లక్షల రూపాయల వరకు పెంచామన్నారు. గతంలో సంస్థలో జరిగిన అవకతవకలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకొంటున్నట్లు వివరించారు. ఫిబ్రవరి నెల నుంచి స్పాట్ బిల్లింగ్ ఏర్పాటు చేస్తామని, వ్యవసాయ కనెక్షన్లకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా మార్చి నెల 31తేది వరకు బిల్లులు కట్టించుకొంటామన్నారు. విద్యుత్ బిల్లులు ఇక నుంచి రీకో ఆఫీసులోనే తయారు చేయించేందుకు నలుగురు వుద్యోగులకు ప్రత్యేకంగా కంప్యూటర్ శిక్షణ ఇప్పిస్తున్నట్లు చెప్పారు. బిల్లులు ఆఫీసులోనే తయారు చేయడం వల్ల సంస్థకు రెండు నెలలకు 25వేల రూపాయలు మిగులు తుందన్నారు. విద్యుత్ చౌర్యం చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, ప్రజలు చౌర్యాన్ని గమనించినప్పుడు ఆత్మకూరులోని తమ సంస్థ కార్యాలయంలోని 80311, 80318, 80319 నెంబర్లకు ఫోను చేసి తెలియజేయాలని ఎం.డి. కోరారు.

### పినాకినీ బ్యాంక్ రైతు క్లబ్

పినాకినీ గ్రామీణ బ్యాంక్ బద్దెవోలు శాఖ ఆధ్వర్యంలో మనుబోలు మండలం కొలనుకుదురు గ్రామంలో శివాలయ వికాస వాలంటరీ వాహినీ రైతు క్లబ్ ప్రారంభోత్సవం 12తేది జరిగింది. ఈ కార్యక్రమంలో పినాకినీ గ్రామీణ బ్యాంక్ జనరల్ మేనేజర్ జి.కృష్ణమూర్తి, నాబార్డ్ ఎ.జి.ఎం. మంజునాథన్, పినాకినీ గ్రామీణ బ్యాంక్ ఏరియా మేనేజర్ మస్తానయ్య, బద్దెవోలు శాఖమేనేజర్ బి.శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.


విద్యుత్ వినియోగదారులకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు

ప్రగతి పథంలో

**ఆత్మకూరు గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (రీకో)**

రి. నంబర్ : కె. 832

ఆత్మకూరు - 524 322, నెల్లూరు జిల్లా

"రీకో" అభివృద్ధికి సహకరిస్తున్న వారందరికీ మా హృదయపూర్వక శుభాకాంక్షలు


జి. అనంతరాము, I.A.S., పర్సన్ ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్, నెల్లూరు

అభివృద్ధి పథంలో "రీకో"


కె. రమణయ్య, B.E., మేనేజింగ్ డైరెక్టర్

| | | |
|---|---|---|
| మొత్తం సర్వీసులు | : | 34430 |
| ట్రాన్స్‌ఫార్మర్‌లు | : | 491 |
| 11 కె.వి. లైను | : | 543.38 కి.మీ. |
| ఎల్.టి. 3 ఫేసు లైను | : | 947.575 కి.మీ. |
| సింగిల్ ఫేస్ | : | 392 కి.మీ. |

రీకో పరిధిలోని 77 గ్రామాలకు, 81 మజరా గ్రామాలకు, 99 కాలనీలకు విద్యుత్ సరఫరా అందజేస్తున్నాం.

బకాయిలు చెల్లించండి - మెరుగైన సేవలు పొందండి

రీకో వినియోగదారులు 5,34,00,000 రూపాయిలు బకాయిలు వున్నాయని, బకాయిలు సకాలంలో చెల్లించి మెరుగైన సేవలు పొందాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

అక్రమ విద్యుత్ చౌర్యాన్ని అరికట్టండి - శిక్షార్హులు కాకండి

- ఒక యూనిట్ విద్యుత్ ఆదా ఒక యూనిట్ ఉత్పత్తికన్నా విలువైనది.
- డబ్బు ఆదా కొరకు విద్యుత్ పొదుపు చేయండి.


జమీన్‌రైతు చందా
విడిప్రతి రూ. 3.00
సంవత్సరానికి రూ.150

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press Ph: 091-861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.